

అసెంబ్లీ ఆవరణలో ఆషాఢబోనాలు
2 లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | బుధవారం | 16 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 44 | పేజీలు : 8 | వెల : 4/-

# నాన్ ఫ్యామిలీ హాస్టళ్లు!



- భాగ్యనగరంలో భలే వసతి గృహాలు
- యువతీయువకులు ఒకే గదిలో ఉండొచ్చట
- కో లివింగ్ పేరుతో సిటీలో కొత్త కల్చర్
- కలిసి ఉండే వారి నుంచి భారీగా వసూళ్లు
- వ్యాపారమే ధ్యేయంగా ప్రోత్సహిస్తున్న హాస్టళ్లు

కో ఎడ్యుకేషన్ విద్యాసంస్థలే ఇప్పటివరకు తెలుసు. రాష్ట్ర రాజధానిలో మాత్రం కో- హాస్టళ్లు పుట్టుకొచ్చాయి. బాయ్స్, గర్ల్స్ సపరేట్ హాస్టళ్ల స్థాయి నుంచి యువతీ యువకులు కలిసి ఉండేలా కొందరు హాస్టళ్లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కోలివింగ్ పేరిట నిర్వహించే ఈ హాస్టళ్లకు కూడా క్రేజీ బాగానే ఉన్నట్లు తెలుస్తోంది. కలిసి ఉంటే కలదు సుఖం.. అనే సామెతను నిజం చేస్తున్నారేమో.. యువతీయువకులు ఈ కల్చర్‌కు అలవాటు పడినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు నిర్వాహకులు భారీగానే రుసుములు వసూలు చేస్తున్నారని చర్చ కొనసాగుతోంది.

2 లో..

- హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య



## మబ్బులు దాటి.. మళ్లీ తిరిగొచ్చి..

- ముగిసిన శుభాంశు శుక్లా రోదసీయాత్ర
- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

**నేటి ప్రభాత సూర్య - ఇంటర్‌నెట్ డెస్క్:**
భారత వ్యోమగామి శుభాంశుశుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగాఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన

మిగతా 2వ పేజీలో..

# నోటి మాటలా? నీటి వాటాలా?

## నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

- జల వివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఏపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జఠిలం

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
ఎన్‌డిఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడి పెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ



రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చి చెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో

మిగతా 2వ పేజీలో..



## రాజ్‌భవన్‌లో బీసీల భవిత!

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు
- గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి

మిగతా 2వ పేజీలో..

## డిప్యూటీ సీఎం భట్టికి లీగల్ నోటీసులు



- రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు
- సీరియస్‌గా తీసుకున్న టీబీజేపీ స్టేట్ చీఫ్

2 లో..

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం



- మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు
- కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి

3 లో..

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట



జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్, బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కి చెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంతరెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా


మిగతా 2వ పేజీలో..



## భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

3 లో..



## నిమిషకు ఊరట

- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

# కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

- విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్
- ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్‌చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధించిన



కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభించినట్లు

మిగతా 2వ పేజీలో..

## మల్లన్న వచ్చేసెయ్!



- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసులు
- 17వ తేదీన కొనసాగనున్న ఎంక్వయిరీ

2 లో..

## తెలంగాణకు అన్యాయం జరగదు

- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :**
తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తెలంగాణ వాదాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని



నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్‌లో

మిగతా 2వ పేజీలో..



## అసెంబ్లీ ఆవరణలో ఆషాఢబోనాలు

**బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## డిప్యూటి సీఎం భట్టికి లీగల్ నోటీసులు

**రోహిత్ వేముల ఆత్మహత్యపై అనుచిత వ్యాఖ్యలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు షాక్ ఇచ్చారు. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపిం చారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ హెచ్‌సీయూలోవిద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ రోహిత్ వేముల హత్యకు కారకులైన వారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదా స్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామ కం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా మంగలశారం బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8.30 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వా నికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్‌రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

## జాతరల్లో జులాయిలు!

**478 మందిని పట్టుకున్న షీ టీమ్స్**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పండుగల సందడి మాటున జేబుదొంగలు ఆకతాయిలు తెగ రెచ్చిపోతుంటారు.. ఇటీవల హైదరాబాద్‌లో మొహరం, బోనాల పండుగపూట ఆకతాయిలు రెచ్చిపోయారు. ఉత్సవాల సమయంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కొందరు పోకిరీలె షీ టీమ్స్ కి రెడ్ హ్యాండెడ్ దొరికిపోయారు. మొహరం, బోనాల పండుగ సీజన్‌లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 478మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు షీ టీమ్స్ అధికారులు. వీరిలో 386 మంది మేజర్లు, 92 మంది మైనర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో 288 మందిని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశామని తెలిపారు.

# నాన్‌ఫ్యామిలీ హాస్టళ్లు!

- భాగ్యనగరంలో భలే వసతి గృహాలు
- యువతీయువకులు ఒకే గదిలో ఉండొచ్చట
- కో లివింగ్ పేరుతో సిటీలో కొత్త కల్చర్
- కలిసి ఉండే వారి నుంచి భారీగా వసూళ్లు
- వ్యాపారమే ధ్యేయంగా ప్రోత్సహిస్తున్న హాస్టళ్లు

**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య:**

హైదరాబాద్ లో కొత్త కల్చర్ యువతను తప్పుదోవ పట్టిస్తోంది. ఐటీ రంగంలో దూసుకుపోతున్న నగరంలో విదేశీ కల్చర్ కూడా కొత్త పుంతలు తొక్కుతూ..సమాజానికి చెడు మెసేజ్ ఇస్తోంది. దేశంలో ఐటీ నగరాలలో ఒకటైన హైదరాబాద్‌కు వలసలు పెరుగుతున్నాయి. ఐటీ ఉద్యోగులు, చదువుకునే యువత ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున సిటీకి వస్తున్నారు. ఐతే ఇక్కడ నివసించడం వారికి కత్తి మీద సాముల మారింది. ఆఫీసుకి దగ్గరగా ఉండాలి, ఒంటరిగా ఎక్కువ కాలం ఉండలేని స్థితి. లవర్ తో ప్రేమ చెట్టాపట్టాల్. ఇవన్నీటికి కలిసి ఉంటే కలదు సుఖం అనుకుంటున్నారు. ఇదే అదనుగా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో కొన్ని హాస్టల్స్ వెలిశాయి. కో లివింగ్ పేరుతో హాస్టల్స్ నడిపిస్తున్నాయి. దీంతో నగరంలో ఈ కొత్త కల్చర్..యువతి యువకులను ఎక్కువ ఆకర్షిస్తోంది.

మొన్నటివరకు సిటీలో ప్రేమ పేరుతో సహజీవనం అనే ట్రెండ్ కొనసాగింది. ఇప్పుడూ కంటిన్యూ అవుతుంది అనుకోండి. కానీ దీని నుంచి ఇప్పుడు కో లివింగ్ కల్చర్ వచ్చింది. సహజీవనం చేయాలంటే కలిసి ఇల్లు అద్దెకు తీసుకోవాలి. సిటీలో సహజీవన పక్షులకు ఇల్లు అద్దెకు దొరకడం కష్టం. ఐతే..ఐటీ ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుంచి



వచ్చిన వారే ఎక్కువ ఉంటున్నారు. అలాగే చదువు కోసం, వ్యాపారం కోసం వచ్చే వారిని హాస్టళ్లు ఆకర్షిస్తున్నాయి. ఐతే వ్యాపారం ధ్యేయంగా విదేశీ కల్చర్ తో యువతను కో-లివింగ్ హాస్టల్స్ నిర్వాహకులుభ్రష్టు పట్టిస్తున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగస్తుల్ని టార్గెట్ గా చేస్తూ డబ్బే ప్రధాన అస్త్రంగా వెలుస్తున్న కో-లివింగ్స్ హాస్టల్స్ దురాక్రమణలు అంతా ఇంతా కాదు... ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, వండర్ లా, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు వంటి మొదలైన బహుళ సంస్థలు, కార్యాలయాలు, కళాశాలలు ఉన్నాయి.

అందువలన దేశంలోని, వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగాల కోసం, స్టడీ, వ్యాపారాల కోసం తరలి వచ్చే యువతి యువకులు తాము పనిచేస్తున్న కంపెనీలకు దగ్గరగా ఉండటానికి ఎక్కువగా హాస్టల్స్‌ను ఆశ్రయిస్తుండటం సర్వసాధారణంగా మారింది. కానీ ఇదే అదునుగా తీసుకుని వారి నిస్సహాయతను ముందుగానే పసిగట్టి కొంతమంది ఆదిభట్ల మున్సిపాలిటీలో టీసీఎస్ ముందు, అలాగే మంగల్ పల్లి గేట్ సమీపంలో పుట్టగొడుగుల హాస్టల్స్ పుట్టుకొస్తున్నాయి. కో లివింగ్ ఉందని.. మీరు ఎవరితో నైనా కలిసి ఉండొచ్చు అని ఆఫర్స్ ఇస్తున్నారు. దీంతో ప్రేమ పక్షులు వీటిని ఆశ్రయిస్తున్నాయి. కొంతమంది అమ్మాయిలు కలిసి ఉంటున్నారు. అయితే హాస్టల్లో రూమ్‌ను ఇద్దరు షేర్ చేసుకుంటే నెలకు ఒక్కరికి రూ. 8000 వసూలు చేస్తున్నారు. అదే ముగ్గురు షేర్ చేస్తే ఒక్కరికి రూ. 6500 లు, నలుగురు షేర్ చేసుకుంటే రూ. 5500 రూపాయలు తీసుకుంటున్నారు. ఇలాంటి పాడు కల్చర్ ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నారని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిసర ప్రాంతాలలోని నివాసగృహాల ప్రజలు, మహిళలు చర్చించుకుని ముక్కున వేలేసుకుంటున్నారు. ఐతే వీటికి మున్సిపాలిటీ పెర్మిషన్ ఉందా? అనుమతి లేకుండా కో లివింగ్ నడిపిస్తున్నార? అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనీ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీ అనుమతి ఇచ్చి ఉంటే.. ఇలాంటి కో లివింగ్ తో సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నారు అని ప్రశ్నిస్తున్నారు. ఈ కో లివింగ్ అంశం పై ఇంతకు ముందు కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంత రావు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు. చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఎవరు స్పందించలేదు. ఐతే ఈ కల్చర్ ఇలానే కొనసాగితే.. జరగరానిది జరిగితే బాధ్యత ఎవరిది..? ఇప్పటికే హోటల్ బుకింగ్ లో అనేక దారుణాలు వెలుగు చూసాయి. సహజీవనం లో క్రిమినల్ చర్యలు చూస్తున్నాం. మరి ఇప్పుడు కో లివింగ్ కల్చర్ వల్ల జరిగే వాటికి బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు.

## మబ్బులు దాటి..మళ్లీ తిరిగొచ్చి..

మొదటిపేజీ తరువాయి..

తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు



పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## రాజ్‌భవన్‌లో బీసీల భవిత!

మొదటిపేజీ తరువాయి..

మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీరాజ్ శాఖ ఈఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని,అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

## నోటి మాటలా? నీటి వాటాలా?

మొదటిపేజీ తరువాయి..

కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

## తెలంగాణకు అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిల్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావును ఇటీవల కాళేశ్వరం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా,ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటనపై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్ రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపు లోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవ



కలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరఫున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. సాహిల్‌ను కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని షకీల్‌పై కూడా కేసు నమోదైంది.



# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.

# బిసిల్లో ముస్లింలకు చోటు తగదు

**దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి**



**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

**23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను హిమాయత్ నగర్ లోని ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

## యూట్యూబ్ శిక్షణతో బైకు దొంగతనాలు

**ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్ట్**

**ఒంగోలు- నేటి ప్రభాత సూర్య :** యూట్యూబ్ చూసి బుల్లెట్ బైక్‌ల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను బాపట్ల జిల్లా అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. జల్సాలకు అలవాటు పడ్డ వీరు దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరిలో ఆరుగురు నిందితులు ఒంగోలులో, మరొకరు కందుకూరులో బీటెక్ చదువుతున్నట్లు- గుర్తించారు. ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని దొంగిలించినట్లు దర్యాప్తులో తేలింది. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా ఉన్నట్లు పోలీసులు అంచనా వేశారు. బుల్లెట్ వాహనాలు చోరీకి గురయ్యాయని అద్దంకిలో 9 కేసులు, నరసరావుపేటలో 1, మద్దిపాడులో 1, చిలకలూరిపేటలో 2, జె.పొంగులూరులో 2 కేసులు నమోదయ్యాయి. కేవలం బుల్లెట్ వాహనాలే దొంగతనానికి గురవడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తీవ్రంగా పరిగణించారు. అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అద్దంకి పట్టణానికి సమీపంలో పార్కు చేసిన 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పోలీసుల బృందం గుర్తించి స్వాధీనం చేసుకుంది. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు.. 8మంది మృతి

**నైనిటాల్- నేటి ప్రభాత సూర్య :** ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం జరిగింది.. టూరిస్ట్ వాహనం అదుపుతప్పి లోయలో పడటంతో 8 మంది మృతి చెందారు. మంగళవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్ లోని పిథోరాగఢ్ మూవాని ప్రాంతంలో జరిగింది ప్రమాదం.పిథోరాగఢ్ లో యాత్రికులను తీసుకుళ్తున్న వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

**ముంబై- నేటి ప్రభాత సూర్య :**

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈసంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్న



ప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసంద ర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15 లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కార ణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్ని రోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై'ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జుని పెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా,కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ ఈడీ లైట్లు, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, టెస్లా ప్రత్యే కతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్క సారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధి కంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించ గలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫ ర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసిం జర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# నల్గొండను నంబర్ వన్‌గా నిలపాలి

- ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక
- మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి
- నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు.



మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ, రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సులపై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ, ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి, లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామనిమంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్, స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి పలు అంశాలపై చర్చిం చారు.



## శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. టీ-జీఐపీసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒకమిలియన్ డాలర్ల(దాదాపు రూ.8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్



చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యూయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకాఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓపెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.



## మంత్రి జూపల్లిని కలిసిన నిథమ్ డైరెక్టర్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ నిథమ్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వెంకట రమణ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## మెదక్ జిల్లా కాంగ్రెస్ నేత హత్య

**అనుమానాస్పద మృతిపై పోలీసుల దర్యాప్తు**

మెదక్- నేటి ప్రభాత సూర్య : మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతరకు చెందిన కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ (35) అనుమానాస్పద రీతిలో మృతిచెందాడు. అతని కుడి భుజం నుంచి రెండు బుల్లెట్లు- దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ప్రత్యర్థులు ఆయనను కాల్చి చంపినట్లు తెలుస్తోంది. రియల్ వ్యవహారంలో ఈ ఘటనజరిగిందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శవపరీక్ష కోసం అనిల్ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న అనిల్ తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు- ప్రకటించారు. పెట్రోలు బంక్ నిర్వహిస్తున్న అనిల్.. సోమవారం రాత్రి మెదక్ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. ఇదే మండలం చిన్నఘనపూర్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు అదుపు తప్పి కల్వర్టుకు వాహనం ఢీకొట్టింది. దీంతో కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. అనిల్‌కు తీవ్రగాయాలు కావడంతో అక్కడున్న వారు గమనించి మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అయితే పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించగా బుల్లెట్ల విషయం వెలుగులోకి వచ్చింది. ప్రత్యర్థులు కారు ఆపి తుపాకీతో కాల్చినట్లు ప్రచారం సాగుతోంది.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. శాలివాహన నగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# సంపాదకీయం

## బిసి రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికల సమరం !

బిసి రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బిసి రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నినాదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలులో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది.

ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది.

అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు.

గడిచిన స్థానికసంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి.

ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్లను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు.

ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాదిలో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం




**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీ టీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ,కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటి ఫైడ్ చేసిన తర్వాత ఎంపీ టీసీ స్థానాలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు.కాగా, తాజాగా సంగా రెడ్డి జిల్లాలో ఇంద్రే శం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీ టీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటుచేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీ కరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీరాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ-వల నల్గొండ జిల్లాలోని హలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీలలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

## గ్రామాల్లో స్థానిక సంబరం

### ఎన్నికల కోసం కదులుతున్న పార్టీలు




స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. బిసి రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని చాలామంది భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బిసి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. గ్రామాల్లో ఇంకా బిఆర్ఎస్ పార్టీ కేడర్ బలంగా ఉండగా, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఊపుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవడం వంటి పరిణామాలతో స్థానిక ఎన్నికల పోరాటం హోరాహోరీగా ఉండనుంది. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చామనే అంశంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుంది. రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతుభరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. గ్రామాల్లో ఇప్పటికే ఎవరు దేనికి పోటీ చేస్తున్నారో ఖరారు చేసేసుకుంటున్నారు. సర్పంచ్ ఎన్నికలకు మాత్రం పోటీ విపరీతంగా పెరిగింది. అలాగే బీఆర్ఎస్ తమకున్న కేడర్, గతంలో చేసిన పనులు, ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందని అభిప్రాయపడుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరచూ పార్టీ సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశర చేస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

### మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సమాలోచనలు





**మహబూబ్‌నగర్, నేటి ప్రభాత సూర్య :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీసీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధి లోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని సాగనున్నారు. ఇష్టపికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.




# స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

### నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

**కాకినాడ- నేటి ప్రభాత సూర్య :** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధురాలిగా,సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యం నుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు.నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలంగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు. బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరి నోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

# మాకొద్దీ తెల్లదొరతనమంటూ..నినదించిన కవి

### జాతీయకవి గరిమెళ్ల సత్యనారాయణ



**శ్రీకాకుళం :** మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతి కి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు. 1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


## మందమర్రి మున్సిపల్ టిపిఓను బదిలీ చేయాలి



**మందమర్రి:నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 15:**
మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు గారికి వినతి పత్రం సమర్పించిన బహుజన సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న టీపీవో అధికారిని రెండు రోజులు మాత్రమే విధులు నిర్వహించాల్సి ఉండగా, ఆ రెండు రోజులు కూడా పట్టణ ప్రజలకు అందుబాటులో లేక సామాన్య ప్రజల పనులు ముందుకు సాగడం లేదు. టిపిఓ విధులకు సరిగా హాజరు కాకపోవడంతో మున్సిపాలిటీ ముగ్గురు టీపీబివోలను నూతనంగా నియమించారు వీరికి పని చెప్పే అధికారిని లేకపోవడంతో ఈ యొక్క అధికారులకు ఉచితంగా జీతాలు ఇస్తున్నారని పట్టణ ప్రజలు మండిపడుతున్నారులి డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని మార్చి పూర్తిస్థాయి టి పి ఓ ను నియమించాలని పట్టణ ప్రజల తరఫున బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మందమరి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ మందమర్రి పట్టణ నాయకులు ఎండి మతిన్ ఖాన్ ఎస్.కె రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నపై దాడిని ఖండిస్తూ నల్ల రిబ్బన్లతో నిరసన



**మంచిర్యాల, జూలై 15 (ప్రభాత సూర్య. ప్రతినిధి):**
తీన్మార్ మల్లన్న ఆఫీస్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, "తీన్మార్ మల్లన్న వంటి బీసీ నేతలపై దాడులు చేయడం యావత్ బీసీ సమాజాన్ని దెబ్బతీయడమే" అని తీవ్రంగా విమర్శించారు. ఈ దాడికి తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్పడినట్లు పేర్కొంటూ, ఇందుకు పాలకుల సహకారమే కారణమని ఆరోపించారు. దాడికి ప్రోత్సాహకురాలిగా భావిస్తున్న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యకర్తలు, సంఘ నాయకులు పెద్దఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు రాజేష్, వెంకట్, మల్లికార్జున్, నరేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో జంక్షన్ల తొలగింపు: రహదారి విస్తరణలో భాగంగా చర్యలు



**మంచిర్యాల నేటి ప్రభాతా సూర్య. ప్రతినిధి జులై 15.**
మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై నిర్మితమైన నాలుగు జంక్షన్లను మంగళవారం అధికారులు యుద్ధప్రాతిపదికన తొలగించారు. ఈ చర్యలు సిక్స్ లైన్ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టినట్టు సమాచారం.గత మున్సిపల్ పాలకవర్గం పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఒక్కో జంక్షన్‌కు సుమారు రూ. కోటి ఖర్చుతో నాలుగు జంక్షన్లను నిర్మించింది. అయితే వీటి నిర్మాణం అనంతరం జంక్షన్ల వద్ద వాహన రాకపోకల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు తెలిపారు. ప్రస్తుత మున్సిపల్ నిర్వాహకులు ఈ ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, సిక్స్ లైన్ రహదారి విస్తృతికి అడ్డంగా ఉన్న ఈ జంక్షన్లను తొలగించడంపై దృష్టి సారించారు. సోమవారం అర్ధరాత్రి నుంచే కొన్ని జంక్షన్ల వద్ద అప్రూచ్ వర్క్ ప్రారంభమైంది. మంగళవారం ఉదయం బుల్లడజర్స్ సాయంతో తొలగింపు చేపట్టారు.

## జనావాసాల్లోకి చుక్కల దుప్పి కలకలం

**హాజీపూర్, జూలై 15 (ప్రభాత సూర్య ప్రతినిధి):**



హాజీపూర్ మండలంలోని గడ్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు సమీపంగా ఉన్న గాంధారి ఖిల్లా సఫారీలో సంచరిస్తున్న చుక్కల దుప్పి సోమవారం రాత్రి దారితప్పి జనావాసాల్లోకి ప్రవేశించడంతో కలకలం సృష్టించింది.
దుప్పి గడ్డారుబల్లి బెటాలియన్ పరిసర ప్రాంతంలోని నివాస గృహాల వద్ద కనిపించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో, అధికారులు స్పందించి దుప్పిని అటవీ ప్రాంతానికి తరలించారు. అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామస్థులు రాత్రి భయభ్రాంతులకు లోనయ్యారని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర వర్క్షాప్‌కు విస్తృత ఏర్పాట్లు



**మంచిర్యాల, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
బహుజన రాజకీయ సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్రస్థాయి వర్క్షాప్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఈ నెల 19న శనివారం మల్లాపూర్ లోని వీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో మొదటి సెషన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పాల్గొని యువ నాయకత్వానికి దిశా నిర్దేశం చేయనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు కవి గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, అనంతరం 3 నుంచి 4 గంటల వరకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రసంగించనున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్వీ నాయకత్వాన్ని ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ వర్క్షాప్ ఏర్పాట్లను మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏం డి ఎం.బాగుపడతాం అనుకున్నాం.. బాధపడుతున్నాం'



### హెచ్ ఎం ఎస్. ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆవేదన

**మందమర్రి, నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 15:**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కార్మికుల జీవితాలు మెరుగవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు వాస్తవ పరిస్థితుల్లో బాధపడుతున్నామని హెచ్ ఎం ఎస్ (హింద్ మజ్దూర్ సభ) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.
రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు తమ ప్రాధాన్యతను కోల్పోయి కార్మికుల కోసం పోరాడాల్సిన బదులు మభ్య పెట్టడం, ప్రయోజనాలు పొందడం వంటి పనుల్లో మునిగిపోయాయని విమర్శించారు. ఇవే సంఘాలు ఇప్పటికైనా కార్మిక హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.అలాగే, తెలంగాణ వచ్చిన అనంతరం సింగరేణిలో ఒక్క కొత్త గని కూడా ప్రారంభం కాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి, కార్మికుల ఉపాధికి ఎదురైన దెబ్బగా అభివర్ణించారు.
"వట్టి మాటలు కాకుండా, ప్రత్యక్షంగా కార్యాచరణలోకి రావాలి. కార్మికుల సంక్షేమమే అసలైన ధ్యేయం కావాలి" అని రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు హెచ్ ఎం.ఎస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి కలెక్టర్ కృషి

**మంచిర్యాల నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి, జూలై 15:**
ప్రజల అభ్యర్థనలు, సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పలు మండలాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జైపూర్, నెన్నెల, మంచిర్యాల, క్యాతనపల్లి, మందమర్రి, చిర్రకుంట, బెల్లంపల్లి తదితర ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు. మొత్తం 39 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. అవసరమైన శాఖలకు వాటిని పంపించడంతో పాటు, తదుపరి చర్యలపై సమగ్ర మానిటరింగ్ చేస్తామని ఆయన అన్నారు. పౌరుల



సమస్యలను అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేయకుండా, వేగంగా స్పందించేందుకు ఈ కార్యక్రమం ఉపయుక్తంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**మంచిర్యాల, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యా రంగంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ కోరారు. మంగళవారం మంచిర్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాల భద్రత కోసం ప్రహరీ గోడలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తగిన విధంగా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలంటే జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అంతేగాక, రెగ్యులర్ ఎంఈఓ (మండల విద్యాధికారి), డిఈఓ (జిల్లా విద్యాధికారి) పోస్టుల భర్తీ



కూడా అత్యవసరమని అన్నారు.విద్యార్థుల భవిష్యత్ కోసం విద్యా రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నదని శ్రీకాంత్ అన్నారు.

## మద్యం మత్తులో అంబులెన్స్ నడిపిన డ్రైవర్ పట్టుబాటు

**మంచిర్యాల, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**
మద్యం సేవించి అంబులెన్స్ నడిపిన ఓ డ్రైవర్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో పట్టుబడిన ఘటన మంగళవారం మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది.
ట్రాఫిక్ పోలీసులు మున్సిపల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా, ఓ అంబులెన్స్ డ్రైవర్ మద్యం సేవించిన స్థితిలో వాహనం నడుపుతున్నట్టు నిర్ధారణ అయిందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారే ఈ వ్యవహారంపై పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. సదరు డ్రైవర్‌పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ప్రజల రక్షణలో ఉండాల్సిన అంబులెన్స్ వాహనంలోనే ఇలాంటి నిర్లక్ష్య ఘటన చోటుచేసుకోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## మంచిర్యాలలో ఆర్డీవో శ్రీనివాస్‌రావుకు అదనపు కలెక్టర్ బాధ్యతలు

**మంచిర్యాల, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):**



మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఆర్డీవో శ్రీనివాస్ రావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి వరకు ఈ బాధ్యతలు ఖాళీగా ఉండగా, తాజాగా తాత్కాలిక ప్రాతిపదికన ఈ నియామకం జరిగింది.గత నెలలో పదవీ విరమణ పొందిన సబావత్ మోతీలాల్ స్థానంలో ఈ బాధ్యతలు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు శ్రీనివాస్ రావు ఈ పదవిలో కొనసాగనున్నారు. పోస్టు ఖాళీ ఉండటంతో జిల్లాలో రెవెన్యూ పరిపాలనలో నిరవధిక అంతరాయం ఏర్పడుతుందని అధికార వర్గాలు భావించాయి. ఈ నేపథ్యంలో తక్షణమే నిర్ణయం తీసుకొని ఆర్డీవోకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



**మందమర్రి నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి జులై 15:**
తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జరిగిన దాడిని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా మండల యువజన అధ్యక్షుడు శ్రీ శేఖర్ మాట్లాడుతూ, "జాగృతి దుండగులు మల్లన్న కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించి ఫర్నిచర్ ధ్వంసం చేసిన తీరు తీవ్రంగా ఆవేదన కలిగిస్తోంది. ఇది ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా సాగిన చర్య. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి," అని పేర్కొన్నారు. అసహన భావనతో రాజకీయంగా ఎదురుదాడులకు తెగబడటం ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పండుగ



**మంచిర్యాల నియోజకవర్గం.నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి. జులై 15**
లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఎం ఆర్ ఓ. వద్ద లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ మరియు మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ గారితో కలిసి పంపిణీ చేసిన మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, సంబంధిత అధికారులు..
ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు మాట్లాడుతూ ఒక్కొక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం..
సంక్షేమ పాలన అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదం ఇస్తున్న ప్రజలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## విద్యలో వినూత్న పద్ధతులు.. టీ షర్టులపై మానవ అవయవాలతో శిక్షణ



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి , జూలై 15**
దండేపల్లి మండలంలోని గుడి రేవు ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఆసక్తికరంగా మలచేందుకు ఉపాధ్యాయులు వినూత్న విద్యా బోధనను ప్రవేశపెట్టారు. మంగళవారం నాడు విద్యార్థులలో సైన్స్‌పై ఆసక్తి పెంచే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా టీ షర్టులపై మానవ అవయవాలను చిత్రీకరించి, విద్యార్థులకు మానవ శరీర నిర్మాణం, అవయవాల పనితీరు తదితర అంశాలపై వివరించారు. ఈ ప్రయోగాత్మక బోధన ద్వారా విద్యార్థులు సులభంగా విషయాన్ని గ్రహించగలుగుతారని, విషయ పరిజ్ఞానం పెరుగుతుందని హెచ్‌ఎం బుచ్చయ్య తెలిపారు. ఈ విధానం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడంలో తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# షాద్‌నగర్ గ్రంథాలయంలో హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం కార్యక్రమం

### ఆధ్యాత్మిక సాధనతో హృదయంతో జీవించే మార్గం హార్ట్‌ఫుల్‌నెస్ సాధన



**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ అల్వాలదర్శన్ గౌడ్ (జూలై 15) :** షాద్ నగర్ గ్రేడ్1 గ్రంథాలయంలో మంగళవారం, బుధవారం, గురువారం రోజులలో ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా హృదయాన్ని కేంద్రబిందువుగా చేసుకొని జీవించే జీవన శైలిని అవలంబించే అవకాశాన్ని అభ్యాసకులు పొందుతున్నారు.హార్ట్‌ఫుల్‌నెస్ సాధన ద్వారా మనస్సుకు ప్రశాంతత, హృదయానికి సంతృప్తి, ధైర్యం, స్పష్టత, కరుణ వంటి విలువలు అభివృద్ధి చెందుతాయి. ప్రతి ఒక్కరూ తమ హృదయంతో సజీవంగా జీవించగలగటం ఈ సాధన ముఖ్య ఉద్దేశం, అని సి.ఎస్.ఆర్ మూర్తి, జై. ఉమా, మోహన్, కె. రాజు, గోవింద రాజు అన్నారు. అలాగే షాద్‌నగర్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్మోహన్ రెడ్డి, నక్క బాలరాజ్, విరేష్, క్యూసెట్ శ్రీనివాస్ యాదవ్, అల్వాల దర్శన్ గౌడ్, చీపిరి శివరాములు యాదవ్, కృష్ణారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రవి నాయక్, అలోన్‌పల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొని ధ్యానం అధ్యాపకులకు శాలువతో సన్మానించారు.

# అల్వాల్ రైతు వేదికకు కొత్త మెయిన్ డోర్ విరాళం

- మాజీ సర్పంచ్ గులాం ఫరూక్ గారి కుమారుల ఔదార్యం
- రూ. 25,000 విలువైన ఐరన్ డోర్ ఏర్పాటు-వ్యవసాయ శాఖ తరపున కృతజ్ఞతలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 15):** కేశంపేట మండలం పరిధిలోనిఅల్వాల్ గ్రామంలోని రైతు వేదిక ప్రధాన ద్వారం (మెయిన్ డోర్) గతంలో విరిగిపోయిన నేపథ్యంలో, గ్రామ అభివృద్ధి పట్ల నిబద్ధతతో ముందుకొచ్చిన అల్వాల్ మాజీ సర్పంచ్ గులాం ఫరూక్ గారి కుమారులు ముస్తఫ్ పటేల్ మరియు అశ్వాక్ పటేల్ స్వయంగా ఖర్చు చేస్తూ రూ,, 25,000 విలువైన కొత్త ఐరన్ డోర్‌ను ఏర్పాటు చేయించారు.గ్రామ వ్యవసాయ శాఖ అధికారుల అభ్యర్ధనకు వెంటనే స్పందించిన వారు, సామాజిక బాధ్యతతో రైతుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని డోర్ ఏర్పాటు చేయడం గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ తరపున గ్రామస్థాయి అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పటేల్ సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వాములవుతుండటమే మంచి సమాజానికి సంకేతమని వారు అన్నారు.

# కాలనీ ప్రజలు సమస్యలను పరిష్కరించాలి: కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు



**బోడుప్పల్ -నేటి ప్రభాత సూర్య:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు, ప్రజా సమస్యలను కార్యాలయం దృష్టికి తెస్తే త్వరగా పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ టిఎసివిఎన్ త్రిల్లేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాలనీ సంక్షేమ సంఘాలతో సమావేశమై పలు సమస్యలపై కార్యాలయ అధికారులు చర్చించారు. నగరపాలక సంస్థ పరిధిలోని మహారాజ ఫోర్ట్, బిపిఎం కాలనీ, బాలాజినగర్ కాలనీ ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఇంటింటి చెత్త సేకరణ, తాగునీరు సరఫరా, డ్రైనేజి సమస్యలు, వన మహోత్సవం, రోడ్డుకిరువైపుల పొదలను శుభ్రం చేయుట, ఫాగింగ్ చేయడం, దోమల నివారణ చర్యలు, వంటి సమస్యలు చర్చించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి.సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళికృష్ణ, సూపర్వైజర్ ఇ. రాజేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాంబుల మోతతో బెంబేలు

### గ్రామాలలో నివాసం ఉండాలంటే భయమేస్తుంది
### వైఎం తండా యువకుడు నవీన్ రాథోడ్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత





**కొత్తూరు, ప్రభాత సూర్య (జూలై 15)** చీకటి పడగానే బాంబుల మోత బెంబేలెత్తుతున్న ప్రజలు. ఈ పరిస్థితులు ఇంకెన్నాళ్లు క్వారీలను నియంత్రించే వ్యవస్థ లేదా అని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే కొత్తూరు మండలం సిద్ధపూర్, గ్రామ శివారు మొదలుకొని శేరిగూడ భద్రయ్యపల్లి, % వీ% తాండ, కొడిచెర్ల, కోడిచర్ల తాండ, పరిసర ప్రాంతాల్లో సూర్యుడు అస్తమించే సమయానికి క్వారీల బాంబుల మోతాతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పరిమితికి మించి ఎక్కువ భూభాగంలో క్వారీలు తోవడంతో వ్యవసాయానికి బోరు బావి వేసిన కూడా నీళ్లు రాక రైతులు లబోదిబోమంటున్నారు. పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న ఆయా గ్రామ ప్రజలకు, ఈ యొక్క క్వారీలతో యమపాశంగా మారింది. చీకటి పడగానే మొదలయ్యే ఈ పేలుళ్లు, నిత్యకృత్యంగా మారడంతో క్వారీ చుట్టూ ఉన్న గ్రామాలు,తండాల ప్రజలు ప్రతిరోజూ రాత్రి తీవ్ర ఆందోళనతో గడుపుతున్నారు. ఈ బాంబుల శబ్దం, కేవలం చెవులకు మాత్రమే కాదు, భూమిని కూడా కంపింపజేస్తుందని, తమ ఇళ్లు కదులుతున్నాయని చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు ఇబందులు పడుతున్నారు .ఈ క్వారీలలో జరుగుతున్న పేలుళ్ల తీవ్రత వల్ల ఇళ్లలో ఉన్న వస్తువులు చిన్నాభిన్నమవుతున్నాయి , చిన్నపిల్లలు వృద్ధులు ఈ శబ్దాలకు భయపడి. తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారానరు .కావున సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని క్వారీలను పూర్తిగా నివారించాలని వైయం తాండ గ్రామ యువకుడు నవీన్ రాథోడ్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశాడు.

# కువైట్లో చిక్కుకున్న మంచిర్యాల వాసి - ప్రధాని మోదీకి వేడుకోలు



**జన్నారం, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** కువైట్లో చిక్కుకుని తీవ్రంగా వేధింపులకు గురవుతున్న తెలంగాణ వాసి గౌర్రె శాంతయ్య తన గోడును వీడియో రూపంలో బయటపెట్టాడు. జన్నారం మండలానికి చెందిన రాంపూర్ గ్రామస్తుడు అయిన శాంతయ్య ప్రస్తుతం కువైట్లో పనిచేస్తున్నాడు.తనపై జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ విడుదల చేసిన వీడియోలో, మూడు రోజులుగా తిప్పుతూ వేధింపులకు గురవుతున్నానని, జీతం ఇవ్వక తిండి కూడా లేక ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. వెక్కి వెక్కి ఏడుస్తూ, తనను కాపాడాలని ప్రధాని నరేంద్ర మోదీని వేడుకున్నాడు. వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శాంతయ్యను రక్షించాలని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# సిగాచి ప్రమాద మృతులకు సరైన పరిహారం చెల్లించాలి: సిఐటియు డిమాండ్



**మంచిర్యాల, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి)** సిగాచి ప్రాంతంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందిన కార్మికులకు సరైన పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నస్పూర్ కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దుంపల రంజిత్ మాట్లాడుతూ, "కార్మికుల ప్రాణాలను తక్కువ అంచనాలో చూసే వ్యవస్థ మార్చాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలలో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలి. కార్మికుల హక్కులను కాపాడేందుకు కార్మిక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలి" అని అన్నారు. కార్మికుల భద్రత, భవిష్యత్ కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# దేవుడా.. కరుణించవయ్యా రైతులు పూజలు

### పత్తి, మక్క తదితర పంటలు, కాపాడేందుకు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 15):** కేశంపేట మండలంలో వర్షాలు లేక రైతుల జీవితాలను కలచివేస్తోంది. గత నెల రోజుల క్రితం కురిసిన వర్షాలపై ఆశపడి లేమామిడి, తుర్కలపల్లి, గాంధీ శంకర్‌పల్లి, నాను తాండ, భోదునంపల్లి గ్రామాల రైతులు దాదాపు వేల ఎకరాల్లో మక్క, పత్తి తదితర,పంటలు సాగు చేశారు. అయితే ఆ తర్వాత వర్షాలు నిలిచిపోవడంతో ఆతరువాత ఎండిపోయే స్థితికి చేరుకుంటున్నాయి.తమ కష్టాలను తీర్చే దైవంగా భావించి, గ్రామ రైతులు మంగళవారం నాడు లేమామిడి లోనీ శ్రీ ఆంజనేయ స్వామిని శరణు వేడుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వరద పార్శం పోసి, వర్షాలు కురిసేలా భగవంతుడిని గ్రామంలో ఊరేగింపుగా భజనలు చేస్తూ ప్రార్థించారు. అప్పులు చేసి పంటలు వేసిన రైతులు కంటిపాపలా చూసుకుంటున్న పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. "దేవుడుకరునీంచి, రైతన్నల పంటలు కాపాడాలి" అంటూ వారు భగవంతునికి పూజలు చేస్తూ ప్రార్థించారు.

# ఈనెల 17న సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం


తేది 15.07.2025

పత్రిక ప్రకటన


గురువారం తేది 17.07.2025 రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మందమర్రి లోనీ సి ఈ ఆర్ క్లబ్ లో డాక్టర్ విశ్వనాథ మహర్షి గారి (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆయుర్వేద

**మందమర్రి, జూలై 15 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):** పట్టణంలోని సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలో ఈనెల 17న (బుధవారం) ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన శ్రీమాతా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఈ కార్యక్రమానికి హాజరై సేవలందించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్న ఈ శిబిరంలో ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆయుర్వేద సలహాలు, చికిత్సలు పొందవచ్చు. అవసరమయ్యే వారు తప్పకగా పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు.

# మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌తో సమస్యలను సత్వరం పరిష్కారం చేయవచ్చు

### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### షాద్ నగర్, కొత్తూర్ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధిపై అధికారులు,స్థానిక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 15)** షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో షాద్ నగర్ మున్సిపాలిటీ,కొత్తూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ,కొత్తూర్ మున్సిపాలిటీ ని సుందరమైన, అభివృద్ధి చెందిన పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అంశాల వారీగా చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యర్ధల సేకరణ, నిర్వహణ పకడ్బంది చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ నిర్వహణ ఉండాలని అన్నారు.షాద్ నగర్ కొత్తూర్ పట్టణంలో అనువైన స్థలాల లో పార్కులు అభివృద్ధి చేయాలని సూచించారు.పట్టణంలో ప్రధాన కూడళ్లను సుందరికణ చేయాలని, అలాగే ప్రధాన రహదారులను వెడల్పు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూమి కబ్జా చేసే ఎవరినైనా, చివరికి నా చుట్టమైనా సరే, కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి.కావున మాస్టర్ ప్లాన్ తప్పకుండా తయారు చేయాల్సిన అవసరమును వివరించారు. డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ వివరాలు ,స్ట్రీట్ లైట్ వివరాలు క్లుప్తంగా వచ్చేటట్లు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని కోరారు. అధికారులు బదిలీ అయిన కానీ మాస్టర్ ప్లాన్ ఉంటే కొత్తగా వచ్చే ఉద్యోగులు త్వరగా మున్సిపాలిటీ స్వరూపాన్ని తెలుసుకొని సత్వరంగా సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని,దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, వాటిని గుర్తించి రికవరీ చేయాలని, అవసరమైతే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. షాద్ నగర్ ,కొత్తూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులకు సంబందించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య జాతీయ తెలుగు దిన పత్రిక


# "రజకుల పట్ల సింగరేణి యాజమాన్యం దయ చూపాలి"



**మందమర్రి, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** సింగపూర్ ఆర్ %ఉ% ఆర్ కాలనీలో నివసిస్తున్న రజక కుటుంబాలకు అండగా నిలవాలని సింగరేణి యాజమాన్యాన్ని రజక వృత్తిదారుల సంఘం కోరుతోంది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రాములు మంగళవారం మధ్యాహ్నం సింగరేణి జీఎం కి వినతిపత్రం సమర్పించారు. వీరన్నారు: "ఆ కాలనీలో ఉన్న మాకు ప్రాతినిధ్యం వహించే మడెల్ అయ్య గుడి నిర్మాణానికి సంస్థ సహకరించాలి. ఇది మా ఆధ్యాత్మికతకు, సామాజిక ఏకతకు మార్గదర్శకంగా నిలుస్తుంది." సామాజిక బాధ్యతలో భాగంగా సంస్థ స్పందించాలని, రజక కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# డాక్టరేట్ సాధించిన రజియా సుల్తాన్‌ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**మందమర్రి, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మండల పరిషత్ కార్యాలయంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న రజియా సుల్తాన్ డాక్టరేట్ పట్టా పొందిన సం దర్భంగా ఆమెను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "ఏపీవోగా సేవలందిస్తూ, సామాజిక కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటూ, అందరితో ప్రేమగా మెలగుతున్న రజియా సుల్తాన్‌కు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం," అని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎం.పి.ఓ. సత్యనారా యణ, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, రాజన్న, కాపురపు సతీష్, నీలం ఆనంద్, రేగుంట రాజయ్య, ఉప్పరి శ్రీను, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.**



**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నిరంతరం తనిఖీలు చేపట్టాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం వివిధ రంగాల కార్మికులతో టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రోషపతి మాట్లాడుతూ సంగారెడ్డిలో సిగాచి పరిశ్రమ వాడలో 45 మంది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయని, ఎనిమిది మంది ఆచూకీ లభించలేదని, వివిధ ఆస్పత్రిలో 33 మంది చికిత్స పొందుతున్నారని, వీరికి ప్రకటించిన ఆర్థిక సహాయం మృతి చెందిన వారికి కోటి రూపాయలు, ప్రమాదంలో గాయపడ్డ వారికి 50 లక్షలు ఇవ్వాలని కోరారు. పారిశ్రామిక విధానాల చట్టం 1947, ఫ్యాక్టరీల చట్టం 1948, కనీస వేతనాల చట్టం 1948 సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శీతల రోషపతి. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిమెంటు పరిశ్రమలలో, వివిధ పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చూడాలని, ప్రతి పరిశ్రమ చెకప్ చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాజధాని అయిన హైదరాబాదులో కల్తీకల్లు వల్ల పదిమంది మృతి, 34 మంది చికిత్స పొందుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కల్తీ కల్లు విక్రయించకుండా నివారించాలని, వివిధ కూలీ పనులు చేసుకొని అలసిపోయిన కార్మికులు కల్లు సేవించిన వారు ప్రాణాల మీదికి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, రామయ్య, ప్రకాష్, ఆజాద్, ప్రభాకర్, ప్రసాదు, సతీష్, వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు కార్మికులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్



**ముఖ్యఅతిథిగా జీఎం జి.దేవేందర్**

**మందమర్రి, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మందమర్రి ఏరియాలోని కాసిపేట-01 %ఉ% 02 భూగర్భ గనుల గైర్హాజరు ఉద్యోగుల కోసం ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని మంగళవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక సిఇఆర్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సింగరేణిలో ఉద్యోగం కలగడం అదృష్టం. మీ తల్లిదండ్రులు చేసిన సమయంలో ఉన్న కష్ట పరిస్థితులు ఇప్పుడు లేవు. కనుక ప్రతి ఉద్యోగి విధిగా హాజరు నమోదు చేసి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు. సింగరేణి కల్పిస్తున్న సదుపాయాలు ఇతరత్రా ఏ సంస్థల్లో లేవని తెలిపారు. ఉద్యోగులు నెలకు కనీసం 20 మస్టర్లు చేయాలన్నది ఆయన సూచన.

ఈ కార్యక్రమంలో 214 మంది గైర్హాజరు ఉద్యోగులకు పిలుపు ఇచ్చిన 74 మంది మాత్రమే తమ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. టు జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతున్న బిజెపి



**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** దేవరకొండ రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. నల్గొండ జిల్లా 23వ మహాసభ దేవరకొండ లోని ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా 23వ, జిల్లా మహాసభ దేవరకొండ పట్టణంలోని అమరజీవి లిమందడి నర్సింహా రెడ్డి ప్రాంగణం (సాయి రమ్య ఫంక్షన్ హాల్)లో నిర్వహించారు. మహాసభకు ముందు లిసిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమ జీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసు కుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావో యిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం



దుర్మార్గం అన్నారు. ఈ మహా సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పల్లా దేవేం దర్ రెడ్డి, టి వెంకటేశ్వర్లు, బొ ల్లె మంజుల అధ్యక్ష వర్గం వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు, ఉజ్జిని యాదగిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజ చారి, బొడ్డుపల్లి వెంకటరమణ, బంటు వెంకటేశ్వర్లు, బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, వల్లమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ చొరవతో ఎల్ ఓ సి మంజూరు

**మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి సహకారంతో**

**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలి కుమారుడు తాళ్ల పెల్లి చందు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 4,50,000 లక్షలు ఎల్‌ఓసి మంజూరీ చేయించి ఔదార్యం చూపారు. పాలకవీడు మండలం పాలకీడు గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి చిన్నప్ప కుమారుడు తాళ్లపల్లి చందు హైదరాబాద్ నిజాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చేతిలో ఉన్న చివరి రూపాయి వరకు ఖర్చు కాగా ప్రభుత్వ నుండి ఆర్థిక సహకారం అందించాలని తాళ్లపల్లి చందు వల్ల అమ్మ పాలకవీడు మాజీ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి. నీ ఆశ్రయించారు. దీంతో బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందిం చిన మంత్రి ఉత్తమ్ వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వైద్య చికిత్సల నిమిత్తం రూ 4,50,000 లక్షలు మం జూరి చేయించారు. మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేం దర్ రెడ్డి బాధితుడు తాళ్లపల్లి చందు కు మంజూరైన రూ 4,50,000 లక్షల ఎల్ వో సి ని అందజేసి అండగా ఉం టానని ధైర్యం కోల్పోవద్దని బాధితుడికి భరోసా కల్పిం చారు. బాధితుడి కుటుంబ సభ్యులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖాళీ గ్యాస్ సిలిండర్లతో ఉడాయించిన మదూర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

**- సిలిండర్ కోసం ఏజెన్సీ కార్యాలయం చుట్టూ వినియోగదారుల చెక్కర్లు**

**- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**

**- పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు**




**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** గ్యాస్ ఏజెన్సీలో సంవత్సరాలుగా పనిచేస్తూ తీరా గ్యాస్ ఇస్తామని నమ్మ పలికి ఖాళీ గ్యాస్ సిలిండర్లతో మరికొన్ని డబ్బులతో వినియోగదారుల నుండి తీసుకొని మద్దూర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఒకరు ఉడాయించారు. తాండూర్ పట్టణ కేంద్ర మద్దూర్ గ్యాస్ ఏజెన్సీలో సుమారు పది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఒకరు వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను తెచ్చిస్తామని చెప్పి ఖాళీ గ్యాస్ సిలిండర్ తో డబ్బులతో ఉడాయించినట్లు వినియోగదారులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ పట్టణ కేంద్రంలో సుమారు 35 నుండి 50 మంది దగ్గర డబ్బులు గ్యాస్ సిలిండర్ తీసుకొని వెళ్ళిపోయినట్లు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీ సిబ్బంది తమ గ్యాస్ బుక్ గ్యాస్ సిలిండర్ తీసుకొని వెళ్ళాడని మద్దూర్ గ్యాస్ ఏజెన్సీకి తెలియజేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్లతో డబ్బులతో ఉడయించిన వారిపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని వినియోగదారులు అంటున్నారు. గ్యాస్ సిలిండర్ తీసుకపోవడంతో రోజు ఇబ్బందులకు గురవుతున్నామని వినియోగదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ సిబ్బంది మా గ్యాస్ సిలిండర్ తీసుకెళ్లాడని తమకు కొత్త సిలిండర్ ఇవ్వాలని అడుగుతున్న ఏజెన్సీ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని వినియోగదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి మద్దూరు గ్యాస్ లో పనిచేయడంతోనే నమ్మి సిలిండర్ డబ్బులు ఇచ్చామని వినియోగదారులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మద్దూర్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకొని వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందేలా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

డబ్బులు, ఖాళీ గ్యాస్ సిలిండర్ ఇచ్చాం మళ్లీ ఇవ్వలేదు
హైమద్ పటేల్ తాండూరు పట్టణం

ఇంట్లో గ్యాస్ సిలిండర్ అయిపోతే మద్దూర్ గ్యాస్ ఏజెన్సీ వారికి డబ్బులు కూడా 950 రూపాయలు ఇవ్వడం జరిగింది. అప్పటినుండి గ్యాస్ సిలిండర్ రాలేదు. గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి అడుగుతే వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తూ చర్యలు తీసుకుని వినియోగదారులకు న్యాయం చేసేలా చూడాలి.

# 'డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు'



**మందమర్రి, జూలై 15 (నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్ ఆరోపించారు. ఇళ్ల సముదాయాన్ని సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, మొత్తం 576 ఇళ్లను నిర్మించగా వాటిలో కేవలం 243 లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. మిగిలిన ఇళ్లను హక్కుదారులకు తక్షణమే అప్పగించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఇళ్లలో నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అక్కడ నివాసముంటున్నవారు దినదినభరితం అవుతున్నారని వివరించారు. ప్రజల కష్టాలను అధిగమించేందుకు వెంటనే కనీస సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 17న వికలాంగుల పెన్షన్ పై చలో కరీంనగర్




**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** వికలాంగుల పెన్షన్ పెంపుదల కోసం ఈనెల 17న కరీంనగర్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆడెపు నరసయ్య , వికలాంగుల మండల అధ్యక్షులు కొలుపుల మహేందర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ 6 వేలు, వృద్ధులకు , గీత, నేత కార్మికులకు రూ 4 వేలు ఇస్తామని చెప్పి 18 నెలలు గడిచిన కూడా స్పందన లేకపోవడంతో ఈనెల 17న కరీంనగర్ లో జరిగే వికలాంగుల సమావేశానికి మండలంలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో వికలాంగుల మండల అధ్యక్షులు కొలుపుల మహేందర్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఆడెపు నరసయ్య, మునిగంటి కనకయ్య, బుర్ర రామచంద్రం, రామంచ రాజయ్య, కవంపల్లి లక్ష్మయ్య, కవంపల్లి బూదవ్వ, మునిగంటి గౌరవ్వ, మునిగంటి లచ్చవ్వ, పిట్టల ఎల్లయ్య ఉన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఆ ముగ్గురు ఇదే హవా

**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** గ్రేట్ వన్ మున్సిపాలిటీగా పేరుందిన మిర్యాలగూడ మున్సిపాలిటీలో లోకల్..నాన్ లోకల్ మరియు కాస్ట్ ఫీలింగ్ తో సిబ్బందిపై తారతమ్యం చూపిస్తూ, ఆ ముగ్గురు తమ పై అధికారిని మచ్చిక చేసుకుని ఆజమాయిషి చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు... క్రింది సిబ్బందినీ వారు చెప్పింది చేయాలని హుకుం జారీ చేస్తూ వినకపోతే సెక్షన్ లను మారుస్తామని బెదిరిస్తూ మరియు మారుస్తూ తనదైన శైలిలో సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు... ఆ ముగ్గురిలో ఒకరు సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ ప్రతి సెక్షన్ లో తలదూరుస్తూ ఇతర ఉద్యోగులకు తలనొప్పిగా ఉంటున్నాడు, మరొకరు మున్సిపాలిటీలో ఎన్నడూ లేని విధంగా సీనియర్ అసిస్టెంట్ ని కమిషనర్ సిసిగా చెప్పుకొని అందరిని బెదిరింపులకు గురిచేస్తున్నాడు, మరొకరు సిస్టమ్ మేనేజర్, అవుట్సోర్సింగ్ గా విధులు కొనసాగిస్తూ రెగ్యులర్ ఉద్యోగులను మరియు తనకు సంబంధం లేని విషయాలలో కలగ చేసుకొని తోటి ఉద్యోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ఎవరైనా ఇదేమిటి అని అడిగితే కమిషనర్ గారి ఆర్డర్ అని చెప్తున్నారు. ఆ ముగ్గురు వారి పనులు వారు సక్రమంగా నిర్వహించకుండా సిబ్బంది చేసే పనుల్లో తలదురుస్తూ తలనొప్పిగా మారుతున్నారు. ఆ శాఖ అధికారికి లేనిపోని మాటలు సిబ్బంది గురించి చెబుతూ వారు చెప్పింది వేదంగా ఆ ముగ్గురు మున్సిపాలిటీ నీ గుప్పిట్లో పెట్టుకుని చక్రం తిప్పుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనాపటికి వారు చేసే పనులు వారి సక్రమంగా నిర్వహించకుండా సిబ్బంది పనితీరుపై విమర్శలు తెస్తూ ఇబ్బందికి గురి చేస్తున్న వారిపై అధికారి క్షుణ్ణంగా పరిశీలించి తమ పనులను నిర్వర్తించాల్సింది ఎంతైనా ఉందని స్థానికులు వాపోతున్నారు.

# ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం వేడుకలు

**(నేటి ప్రభాతా సూర్య ప్రతినిధి):** ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక ట్రైబల్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అందులో ఫస్ట్ సెకండ్ థర్డ్ ఫోర్త్ బహుమతులు అందజేయడం జరిగిందనీ, ఈ పోటీలలో 80 మంది పాల్గొన్నారు. ఈ సం దర్భంగా అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ 2014లో, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూలై 15ని ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవంగా ప్రకటించిందనీ యువతకు ఉపాధి, మంచి పని మరియు వ్యవస్థాపకత కోసం నైపుణ్యాలను సమకూర్చడం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్య తను జరుపుకోవడానికి. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆ యువత సరైన మార్గంలో నడవాలని సందర్భంగా వారున్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహు మతి ప్రధానోత్సవం అధ్యక్షుడు ఎన్విటి , మేరా భారత్ ఆర్గనైజర్ కొండల్, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత కలిసి బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, చక్రపాణి, రాము, శ్యామల, మీనేశ్వరి ,స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.